TIMES OF VARTHA (01-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/1/2025 6:28 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శనివారం, 01 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 175 పేజీలు 08 వెల : 6/-


## జైపూర్ తీర్మానాన్ని ఉల్లంఘించిన సోనియా కుటుంబం

- ఏకకాలంలో మూడు పదవులను అనుభవిస్తున్న సోనియా కుటుంబం : ఎమ్ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ
- రాష్ట్ర కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, జానారెడ్డి, కుటుంబాలు
- రాష్ట్రంలో కాంగ్రెస్‌లో రాజకీయాలను శాసించే స్థాయిలో ఎదిగిన మాలలు
- రేవంత్ రెడ్డి సర్కారును ప్రశ్నించేందుకే వేల గొంతులు లక్ష డప్పులతో బహిరంగ సభ
- ఎస్సీ వర్గీకరణ కోసం జాతీయ నాయకులందరితో కలిసా..
- బిజెపి రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలుపై పల్లెత్తు మాట్లాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ?



7లో..



## నేను కొడితే మామూలుగా ఉండదు

- గట్టిగా కొట్టడం నా అలవాటు.. ఫిబ్రవరిలో భారీ బహిరంగసభ
- రాష్ట్రంలో ఒక్క పథకం సరిగ్గా అమలు కావడం లేదు
- రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారు
- కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"నేను కొన్నాండ్లుగా గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా.. మీ అందరికీ తెలుసు.. నేను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు కదా.. ఫిబ్రవరి నెల చివరిలో భారీ బహిరంగసభ పెడదాం.. అందరూ రావాలి. తెలంగాణ శక్తి చూపిద్దాం.." అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కావడం లేదని, కైలాసం ఆడుతుంటే పెద్దపాము మింగినట్టుగా రాష్ట్ర ప్రజల పరిస్థితి తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా మేరపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఝురాసంగం నుంచి నిర్వహించిన పాదయాత్ర శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఝురాసంగంలోని సంగమేశ్వర ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ సీఎంకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు. బసవేశ్వర, సంగమేశ్వర,

మిగతా 7లో..

## కోడ్ సాకుతో భరోసా ఆపే కుట్ర

- కేంద్ర మంత్రి బండి సంజయ్



న్యూఢిల్లీ : బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఉన్న గల్లీకి గద్దర్ పేరు పెడతానని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వలేదనే కోపంతో ఆయన మాట్లాడిన మాటలు చిన్న పిల్లల చేష్టల్లా ఉన్నాయని తెలిపారు. సీఎం అహం చల్లారుతుందంటే.. ఆయన ఏ గల్లీ పేరునైనా మార్చుకో వచ్చున్నారు. రేవంత్‌కు అంత ఆసక్తి, ధైర్యం ఉంటే.. ముందు హైదరాబాద్ పేరును భాగ్యన గర్‌గా, నిజామాబాద్ పేరును ఇందూరుగా, ఆయన సొంత జిల్లా పేరును పాలమూరుగా మార్చా లని ఎక్స్ వేదికగా సంజయ్ డిమాండ్ చేశారు. "గద్దర్‌ను జీవితాంతం అవమానించింది కాంగ్రెస్ కాదా..? నక్సల్స్ తో చర్చల సందర్భంగా గద్దర్‌ను మధ్యవర్తిగా ఉపయోగించుకున్నది ఎవరు..? ఆయనపై ఉపా కేసు పెట్టింది కాంగ్రెస్ కాదా..? గద్దర్‌పై 21 కేసులు పెట్టింది.. ఆయన పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగేలా చేసింది ఎవరు..? దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు, చిట్టెం నర్సిరెడ్డి సహా అనేక మంది నేతలు, ఐపీఎస్ అధికారులు, ఎంతో మంది పోలీసుల కుటుంబాలు నక్సలిజం బాధితులు కాదా..?

మిగతా 7లో..

## ఆర్థిక సర్వే.. కాంగ్రెస్‌కు చెంపదెబ్బ

- మా పదేళ్ల పాలనా విజయానికి సాక్ష్యం
- రాష్ట్ర సమగ్రాభివృద్ధిని సర్వే వెల్లడించింది: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వే నివేదిక కాంగ్రెస్ అబద్ధపు ప్రచారానికి చెంపదెబ్బ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెసకు పాలనచేతకాక, గత ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని ఈ సర్వే తేల్చిందని తెలిపారు. ఆర్థిక స్వావలంబన, వ్యవసాయ, మహిళా ప్రగతి, నీటి పారుదల వంటి రంగాల్లో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వ విజయానికి సాక్ష్యమన్నారు. కేంద్రం విడుదల చేసిన ఆర్థిక సర్వే 2024-25 పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో సాధించిన సమగ్ర ప్రగతిని స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. పదేళ్లలో మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు అభివృద్ధి కోసం కృషి చేశారని, ఫలితంగా తెలంగాణ పట్టణాలకు అనేక జాతీయ అవార్డులు దక్కాయని కేటీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం

మిగతా 7లో..



## హైదరాబాద్‌లో సైన్స్‌సిటీ

- రూ.232.7కోట్లతో ఏర్పాటు
- తెలంగాణ యువతకు ఇది వరదాయిని
- శాస్త్ర పరిశోధనలో హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖ్యాతి
- ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రకటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌ను శాస్త్రీయ ఆవిష్కరణలకు కేంద్రంగా మార్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా రూ.232.7 కోట్ల నిధులతో సిఎస్ఐఆర్ ఐఐసిటిలో త్వరలో సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తోందని ఆయన శుక్రవారం ట్విట్టర్ వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రపంచ స్థాయి సౌకర్యం యువతను పరిశోధనల వైపు ప్రేరేపిస్తుందని, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. తెలంగాణ యువతకు ఆచరణాత్మక అభ్యాస అనుభవాలను అందిస్తుందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సైన్స్ సెంటర్‌లో -ఇంటరాక్టివ్, ఇమ్మర్సివ్ ఎగ్జిబిట్స్, -ఖగోళ శాస్త్రం, అంతరిక్ష శాస్త్రం, -రోబోటిక్స్, ఇన్నోవేషన్ హబ్, 3డి డిజిటల్ డోమ్ థియేటర్, -వాక్-త్రూ అక్వేరియం, -మోషన్ సిమ్యులేటర్ వంటి విభాగాలతో పాటు -విద్యార్థి కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్‌లో సైన్స్ సిటీ ఏర్పాటుతో శాస్త్ర పరిశోధన రంగంలో హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖాతికి చేరుతుందని వెల్లడించారు. తెలంగాణలోని విద్యార్థులు, పరిశోధకులకు విజ్ఞాన శాస్త్రాన్ని ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే సాంకేతికత, పరిశోధనలకు ప్రసిద్ధి చెందిందని గుర్తు చేస్తూ సైన్స్ సిటీ శాస్త్రీయ అభివృద్ధిలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత విస్తరింప చేస్తుందని కేంద్రమంత్రి ఆకాంక్షించారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రా..

### లెక్కలు చెబుతా.. ఫామ్‌హౌస్‌లో కూర్చొని గప్పాలు కొట్టడం కాదు

- మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నావ్..
- కేసీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- విద్యపై పెట్టేది ఖర్చు కాదు.. భవిష్యత్ తరాలకు పెట్టుబడి
- విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే బాధ్యత నాదే..
- మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

డిసెంబర్‌లో అధికారం కోల్పోయి.. జూన్‌లో డిపాజిట్ కోల్పోయిన కేసీఆర్.. మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు. ఫామ్‌హౌస్‌లో కూర్చోని గప్పాలు కొట్టడం కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొని లెక్కలు అని చెబుతా విను' అంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. విద్యపై పెట్టేది ఖర్చు కాదని.. భవిష్యత్ తరాలకు పెట్టుబడి అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూర్‌నగర్ మండలంలోని మోగిలిగిద్ద గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సీఎంతోపాటు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు. హైదరాబాద్ సంస్థానం నుంచి ఏర్పడిన రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు, మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి, సత్యనారాయణరెడ్డి, హరగోపాల్ లాంటి మేధావులను అందించిన మొగిలిగిద్ద పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో సంభాషించారు. అనంతరం షాద్‌నగర్ ఎమ్మెల్యే



వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రజలకిచ్చిన హామీలపై వెనక్కి తగ్గేదే లేదని స్పష్టంచేశారు. రూ.7625 కోట్లను 72లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. కేసీఆర్ 2014లో రూ.లక్ష రుణమాఫీ చేస్తానని చెప్పి నాలుగు విడతలుగా మాఫీ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2 లక్షల రుణమాఫీ కొంద 25.50 లక్షల మందికి రూ.21వేల కోట్లు జమ చేశామని తెలిపారు. కేసీఆర్ మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని కాస్తా రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళాకోరుగా తయారు చేశారన్నారు. దాంతో రైతులకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాల్సి వస్తుందన్నారు. రైతు కూలీలకు సైతం ఆర్థిక భరోసా కింద ప్రతి కుటుంబానికీ రూ.12వేలు ఇస్తున్నామన్నారు. దేశ చరిత్రలో కుల గణన చేపట్టిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. బీసీ లెక్కలను తేల్చడంలో ప్రభుత్వం విజయం సాధించిందని అన్నారు. మాదిగల వర్గీకరణ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, వర్గీకరణ చేసి తీరుతామని స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందన్నారు. మొగిలిగిద్ద అభివృద్ధికి రూ.16 కోట్ల నిధులు కేటాయించినట్టు వెల్లడించారు. నోటిఫికేషన్లు వచ్చిన 55 రోజుల్లోనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామని చెప్పారు. పదేండ్లలో యూనివర్సిటీల్లో వీసీల నియామకం, ఉపాధ్యాయుల నియామకం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నియామకాలు చేపట్టిందన్నారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు వెనుకబడుతున్నారనే ఉద్దేశంతో వివిధ దేశాలకు సంబంధించిన అన్ని హంగులతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ రోజు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ని కూడా మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యపై, సాంకేతిక నైపుణ్యం, క్రీడాలపై దృష్టి పెట్టి విద్యార్థులను చైతన్యం చేద్దామన్నారు. గొప్ప మహానుభావులు చదివిన ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా అదృష్టవంతులని కొనియాడారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
01-02-2025



## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ నగరేశ్వర, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ,ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మ వారికి మహిళలు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త రాజేశ్వర్, గంజి వెంకటేశం, కంటాల రమేష్, కొత్త రవీందర్ గుప్తా ,వాసర గంగాధర్, కన్నె సంతోష్, , బిళ్ళకంటి అనిల్, పబ్బ మురళీ, ఎక్కెలి రామకృష్ణ, చితిరాల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని ఏకచక్ర నగర్‌లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ,రోగులకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సమత,పిహెచ్ఎన్ నిర్మల, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## స్కాట్ బెటర్ సంస్థలో 70 మందికి ఉద్యోగాలు

### కాల్ లెటర్లు అందజేసిన టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వేగంగా అభివృద్ధి చెందుతున్న అమెరికన్ ఇండియన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ అయిన స్కాట్ బెటర్, తెలంగాణ ప్రభుత్వం ఐటిఇ అండ్ సి విభాగం, తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) తో కలిసి పనిచేసే, ఆర్టిఫిషియల్ రంగంలో స్థానిక యువతకు నైపుణ్య శిక్షణను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలను సైతం కల్పించింది. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న స్కాట్ బెటర్ సంస్థ, తెలంగాణలోని నిజామాబాద్ నగరంలోని ఐ టి హబ్ కేంద్రంలో తన రెండో శాఖని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో ప్రస్తుతమున్న ఏఐ విశిష్టతను తెలియజేస్తూ నైపుణ్య శిక్షణను అందించడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది యువతీయువకులను తమ కంపెనీకి ఎంపిక చేసుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ఐటీ హబ్ లో ఉద్యోగాలు సాధించిన 30 మందికి టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా కాల్ లెటర్లు అందజేశారు. అనంతరం సీఈఓ సిన్హా మాట్లాడుతూ.., నిజామాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరాల్లో సంస్థ స్థాపించడం శుభపరిణామన్నారు. ప్రపంచవ్యాప్తంగా రానున్న రోజుల్లో నడిచేది ఏఐ రంగమేనన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు యువతలో ఏఐ నైపుణ్యాన్ని పెంపొందించడానికి బోధపడతాయన్నారు. కంపెనీని స్థాపించడమే కాకుండా, స్థానిక యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల కంపెనీ ప్రతినిధులైన రక్షిత్, రాఘవ్ లను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధులు శ్రీనాథ్ రెడ్డి, రఘు తేజ, హన్మంత్, స్కాట్ బెటర్ సీనియర్ టీం లీడర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల నాయకులుగా ఎదగాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 34వ వర్ధంతి సందర్భంగా నవీపేట్ మండల కేంద్రంలో కబడ్డీ క్రీడ పోటీలను నిర్వహించారు. ఈ సభ అధ్యక్షతగా కామ్రేడ్ డి. నవీన్ కుమార్ ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రారంభ ఉపన్యాసం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్ మాట్లాడుతూ.., విద్యార్థి దశ నుంచే ప్రగతిశీల ఆలోచనలతో ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా చుట్టూరా ఉన్న సమాజంలోని యువత పెడదారి పడకుండా గుట్కా గంజాయి మాదకద్రవ్యాల తాగుడుకు బానిస కాకుండా మంచి ఆలోచనతో ముందుకు వెలేవిదంగా యువతను ప్రోత్సహించడం జరిగిందన్నారు విద్యార్థి దశ నుండే ప్రగతిశీల ఆలోచనలతో ప్రగతిశీల యువజన సంఘాన్ని స్థాపించిన మొట్టమొదటి యువ నాయకుడు అని తెలిపారు. కులము మతము వర్గ భేదాలు లేకుండా అందరూ సమానులే చాటు చెబుతూ యువతను ప్రకృతి శీల ఆలోచన వైపు నడిపించిన యువ నాయకుడు వేములపల్లి కిరణ్ కుమార్ అని కొడియాడారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కార్యదర్శి డి. రాజేశ్వర్, నవోదయ స్కూల్ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, తెడ్డి పోశెట్టి, ప్రిన్సిపల్ రఘు, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గొట్ రవీందర్, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, సిపిఐ (ఎంఎల్) మార్స్ లైన్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకటి, సహాయ కార్యదర్శి సిహెచ్ సాయ గౌడ్, కిషన్, ఒడ్డెన్న, సాయి రెడ్డి, కర్క గణేష్,సాయిబాబా, మహేష్, రేహన్, విద్యార్థి యువజన నాయకులు నవీపేట్ మండల విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించికున్న

### కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించికుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గోన్న 124 ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్ , పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

## నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపును పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ.ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించ కుండా అజాగ్రత్తగా, అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయన్నారు. వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని, ఎవరికివారు తమవంతు బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని హితవు పలికారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల వల్ల ఎదుటివారికి కూడా తీరని నష్టం వాటిల్లుతోందన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకుని, తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ చలానాలు విధించినా, ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, ప్రజల ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్ధదాయకమని జాగ్రత్తలు సూచించారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ.. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా ప్రభుత్వం కూడా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జనవరి 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రమాదాలకు ఎన్నో కారణాలు.. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల సంఖ్యా పెరిగేందుకు కారణమవుతోందన్నారు. అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వరరావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణలు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థుతుల గురించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఎం.వీ.ఐ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జక్రాన్ పల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ జక్రాన్ పల్లి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం ఆయన జక్రాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, అందుబాటులో లేని వారి గురించి ఆరా తీశారు. వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరికరాలను పరిశీలించి, సీబీపీ మెషిన్ వినియోగంలో ఉందా అని సిబ్బందిని ఆరా తీశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాలం చెల్లిన ఔషధాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి స్థానంలో కొత్త స్టాక్ ను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## తెలంగాణ జన సమితి ప్లీనరీనీ విజయవంతం చేయండి

### మిడియా సమావేశంలో జన సమితి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ప్లీనరీను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షల కోసం ఏర్పడిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీని ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్లో ఫిబ్రవరి 2న ఆదివారం నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నారని, ఈ ప్లీనరీలో జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై పోరాడేందుకు తీర్మానాలు చేయబడతాయనీ, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్లీనరీని జయప్రదం చేయాలని వారు కోరారు.ఎన్నో ఏండ్లుగా మండల ప్రజలు ఎదురుచూస్తున్న శాతవాహన ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ ను బోనకల్ స్టేషన్ నందు ఆపేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఉద్యమకారు లకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలా ఇచ్చిన హామీని అమలు చేయాలనీ అలాగే 250 గజాల స్థలాన్ని కేటాయించి,ఉదమకారులకు పెన్షన్ అమలు అయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని బోనకల్ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్, వి.బాబు, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్ కే సర్దార్, నాగేందర్రావు,ఎల్ నరసింహారావు ఎల్ నరసింహారావు వి మోహన్ ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ గిడుగు వెంకటేశ్వర్లు ఆర్ వెంకటేశ్వర్లు బీరెల్లి వాసు బీరెల్లి కృష్ణ తాళ్లూరి శ్రీనివాసరావు గూడ పాండురంగ శాస్త్రి పుల్లఖండం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాసంఘాల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బిఆర్ఎస్ బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, హైమావతి తృతీయ కుమార్తె శ్రీజ, కుర్నవల్లి గ్రామ వాస్తవ్యులు బోడపూడి స్టాలిన్ విజయ, ద్వితీయ పుత్రుడు సాయిరాం, నిశ్చయ తాంబూలాలు శుక్రవారం బోనకల్ ఎస్సార్ ఫంక్షన్ హాల్ వేడుకలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం బోనకల్ మండల కమిటీ సభ్యులు జోన బోయిన గురవయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారు శ్రీనివాసరావు, గుర్రం సుధీర్, దొండపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేంద్ర, మూడవత్ సైదా, పెద్దబెరవల్లి రిటైర్డ్ సీఈఓ యనమ్మద్ది శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## యువజన సంఘాలను నిర్మించడమే వేములపల్లి కిరణ్ కుమార్‌కి నిజమైన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామాలలో యువజన సంఘాల నిర్మాణం చేసినపుడే కిరణ్ కుమార్ కి నిజమైన నివాళి అని పి వై ఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి అన్నారు. పి వై ఎల్ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 34 వ సంస్మరణ సభ ను కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా పి.వై.ఎల్ జిల్లా తొలి కన్వీనర్ కామ్రేడ్ కిరణ్ కుమార్ జిల్లాలో మట్కా మరియు గుట్కాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మొదలుపెట్టి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుట్కానీ నిషేధించే నిర్ణయాన్ని తీసుకునే విధంగా పోరాటాన్ని నడిపారని, యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా గ్రామాలలో క్రీడా పోటీలు కిరణ్ కుమార్ నిర్వహించారని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. నేడు గ్రామాలలో యువత గంజాయి డ్రగ్స్ చెడు అలవాట్లకు పాల్పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వారిని చెడు అలవాట్ల వైపు పోకుండా చైతన్యం చేయాల్సిన బాధ్యత మన యువజన సంఘం మీద ఉందని, రాష్ట్రంలో ఉద్యోగా అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఇతర దేశాలకు వెళ్లి కూలి పని చేసుకుంటున్నారని, కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలు ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, డివిజన్ కార్యదర్శి వసరి సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు బండమీద నరసాన్న, ఇప్ప జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, రమేష్, మోహన్, జన్నారపు రాజేశ్వర్, రాజు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం

### సూర్యాపేట జిల్లా టీం లీడర్ గా పాలకుర్తి శ్రీకాంత్ ఏకగ్రీవ ఎన్నిక



తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీకాంత్ ను ఏకాగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన సాంస్కృతిక సారధి కళాకారులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, కాటి నాగరాజు, డప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నేమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష,ఎన్నికల సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

TIMES OF VARTHA (01-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/1/2025 6:28 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
01-02-2025



# ఎడపల్లిలో ఎంఈఓ సాయిలు ఉద్యోగ విరమణ సమావేశం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పలువురు కోరారు. ఎడపల్లి మండల కేంద్రలోని తెలుగు మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంచార్జి ఎంఈఓ సాయిలు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. .ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలో జడ్పీ పాఠశాలలో ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన పలువురు ఎంఈఓలు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దేది టీచర్లేనని అన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నా టీచర్లే ముఖ్య కారణమని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ బాధ్యయుతంగా పని చేస్తూ విద్యార్థులకు మంచి విద్యాబోధన చేస్తూ పాఠశాలను ఆదర్శంగా దిద్దుతున్నారని వారు పేర్కొన్నారు. సమాజంలో టీచర్లకు ప్రత్యేకమైన స్థానం ఉందని వారు పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం కూడా విద్యప్రమాణాల మెరుగుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంచార్జి ఎంఈఓగా సాయిలు పనిచేసి మంచి పేరును సంపాదించారని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఆయన ఇక శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా సాయిలును పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఆర్టియు నాయకులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతి నిధులు, ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాలు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అక్కర్శించాయి. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు మోహన్ రెడ్డి,ఇల్తెపు శంకర్, అభిమన్యు, మండలంలోని టీచర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఈనెల 28న జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి పోటీలను నిర్వహించారు. ఈమేరకు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ జాన్కంపేట్ కు చెందిన విద్యార్థిని సాత్విక మొదటి స్థానంలో నిలవగా, జెడ్పిహెచ్ఎస్ జైతాపూర్ కు చెందిన నవ్యాంజలి ద్వితీయ స్థానంలో నిలిచారు, జెడ్పిహెచ్ఎస్ జాన్కంపేట చెందిన విద్యార్థిని రక్షిత మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్, ఏఎంఓ జీవన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోన్స్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయిలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ కు ఈ ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.

# న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన కట్టెల లింగస్వామికి ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

పూర్తి చేసి అడ్వకేట్ గా నిన్న సర్టిఫికేట్ అందుకున్న సర్వేల్ గ్రామానికి చెందిన కట్టెల లింగస్వామి(కలీం) గారికి సర్వేల్ గ్రామ దళిత విద్యార్థి, యువజనులు శాలువా కప్పి సన్మానించారు. ఎంఏ. బి. ఇడి చదివి, ప్రయివేట్ లెక్చరర్ గా పనిచేస్తూనే ఎల్.ఎల్.బి పూర్తి చేసి అడ్వకేట్ గా పట్టా అందుకున్న లింగస్వామి గారు నేటి విద్యార్థులకు ఆదర్శం అని అన్నారు. లెక్చరర్ గానే కాకుండా కలీం అనే పేరుతో కవిగా, రచయితగా సామాజిక సమస్యలపై స్పందిస్తూ కవితలు రాస్తూ, తన వంతుగా అన్ని సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, గ్రామాలల్లో వివిధ సమస్యలపై, అదే విధంగా రాజ్యాంగం పైన, విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పిస్తూ, సమాజంలో జరుగుతున్న అన్ని పోరాటాల్లో, ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ సామాజిక ఉద్యమకారుడిగా గుర్తింపు పొందాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళిత విద్యార్థి, యువజనులు యువ జర్నలిస్ట్ బోయ అనిల్ కుమార్ ,కట్టెల ప్రకాష్, పంది రాకేశ్, కట్టెల నవీన్ కుమార్, బోయ వంశీ, పంది చందు, కట్టెల ప్రశాంత్, కట్టెల పండు తదితరులు పాల్గొన్నారు.

# మాల సంఘం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వావాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారంమాల సంఘం ఆధ్వర్యలో గద్దర్ జయంతిని నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కొరకు, ప్రజా సమస్యల కోసం,శ్రామికుల కోసం తన ఆట, పాటలతో సమాజాన్ని నిరంతరం చైతన్యం చేస్తూ, సాధ సీదా జీవనాన్ని గడిపారు. అనేక సినిమాలకు పాటల రచయితగా, విప్లవ కవిగా గుర్తింపు పొందాడు. తన జీవితంలో ఎలాంటి రాజకీయ పదవులు అనుభవించ కుండా ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడిన మహా నీయుడని, ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాలసంతోష్రాష్ట్రనాయకులు బంగారు మైసయ్య,మాజీ సర్పంచ్ కుమ్మరి రాజు, మన్నె భూషణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎలక్షన్ ప్రచారంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఢిల్లీలో ఎలక్షన్స్ సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి కి మద్దతుగా శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు .ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుందని. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా రోహిత్ చౌదరి భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి గద్దర్

**గుండెల్లో తూటాలు దించినా పేదల కై పోరాటాలను నడిపిన ప్రజా యుద్ధ నౌకా గద్దర్**

**గద్దర్ ఫౌండేషన్ అధ్యక్షుడు గైని గంగారం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బహుజనులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన యోధుడు గద్దర్ అని, ఆయన ఆశించిన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని గద్దర్ ఫౌండేషన్ అధ్యక్షులు గైని గంగారం అన్నారు. మల్లు స్వరాజ్యం ట్రస్టు భవన్ లో శుక్రవారం జరిగిన గద్దర్ 76వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గద్దర్ జయంతికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రచించిన రాజ్యాంగ పరిరక్షణ కోసం గద్దర్ ఎంతో కృషి చేశారని, ఆర్ఎస్ ఎస్, బిజేపీ రాజ్యాంగ స్థానం లో మనుస్మృతిని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని, కులం మతం పేరున ప్రజల మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తున్నారని, దానిని గుర్తించి ప్రజల్ని చైతన్య పరచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు అన్నారు. గద్దర్ చనిపోకపోతే ఈ అవార్డులు, పద్మ శ్రీలను తృణప్రాయంగా తిరస్కరించే వాడని ఆయన వాపోయారు. దళితులు, పేద ప్రజలందరూ ఐక్యంగా సమసమాజ స్థాపన కోసం, ప్రజలందరికీ తోడ్పాటు అందించేందుకు గద్దర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసినట్లు బీసీ ఉద్యోగుల నాయకులు కరిపేరవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శక్కి విజయ్, షేక్ హుస్సేన్, బంగారు సాయిలు, రామ్మోహన్ రావు, నీరడి లక్ష్మణ్, జేఏసీ భాస్కర్, జహీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. అష్టగంగాధర్, గోదావరి తదితరులు పాడిన పాటలు అందర్నీ అలరించాయి.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**ఎంఎస్ ఎఫ్ సీనియర్ నాయకులు మా ఊరం శ్రీకాంత్ మాదిగ**




టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలను మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ గద్దర్ గారు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, పీడిత వర్గాల సమాజానికి ఒక పెద్దదిక్కుగా, దళిత సమాజానికి ఏ వైపు నుంచి ప్రమాదం వచ్చిన దానిని ఎదిరించే కాడ రాజీలేని పోరాటాన్ని కొనసాగించారని, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని తాను ఎప్పుడు కుల ఉద్యమంగా చూడలేదని ,కుల సృహ ఉద్యమంగా చూసానని ఏబిసిడి లో భాగంగా మేమెంతో మాకు అంత అనేది కుల సృహ ఉద్యమమని, నేను 23 ఏళ్ల నుంచి కారంచేడు ఏబిసిడి కరపత్రాన్ని గుండెకు హద్దుకొని నేను మాలను అయినప్పటికీ సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ కు నేను ఎప్పటికీ అండగా ఉంటానని, చివరగా ఎమ్మార్పీఎస్ అనేది రానున్న కాలంలో భారత దేశంలో ఇంకా సామాజిక న్యాయం కోసం మహత్తరమైన విప్లవ ఉద్యమంగా కాబోతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 20 లోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి, డంపింగ్ యార్డులకు తరలించాలని, బయో మైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు. అన్ని వార్డులలో నిరంతరాయంగా ప్రతిరోజు త్రాగునీటి సరఫరా జరిగేలా పర్యవేక్షించాలని, వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, సరైన అనుమతులు లేని నిర్మాణాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10 రోజులలోగా రియలెస్టిక్ బడ్జెట్ తయారుచేసి నివేదిక సమర్పించాలని, మున్సిపల్ పరిధిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణపై పర్యవేక్షించాలని సూచించారు. పారిశుద్ధ్య వాహనాలను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన ప్రాంతాలలో నూతన వాహనాల కొనుగోలు కొరకు తీసుకోవలసిన చర్యలపై నివేదిక అందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు నగర్ పాఠశాలలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదు

**ఎంపీడీవో భాను ప్రకాష్ వెల్లడి...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం రైతు నగర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వికటించి 14 మంది విద్యార్థులు అస్వస్థకు గురైనట్లు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవస్థమని బీర్కూర్ ఎంపీడీవో భాను ప్రకాష్ వెల్లడించారు. ఆ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా ఫుడ్ పాయిజన్ కు గురి కాలేదని. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను చూసి తాను పాఠశాలను సందర్శించగా అక్కడ ఎలాంటి మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థులు ఆసుపత్రులు పాలైన ఘటనలు చోటు చేసుకోలేదని ఆయన వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అన్ని అవస్థమని ఎంపీడీవో భాను ప్రకాష్ వెల్లడించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకూడదని పాఠశాలలో ఎలాంటి ఘటన జరగలేదని ఎంపీడీవో భాను ప్రకాష్ విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.

# కోర్టు భవాని నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న హైకోర్టు జడ్జిలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నూతన భవన నిర్మాణానికి శనివారం రాష్ట్ర హైకోర్టు జడ్జీలు జె. శ్రీనివాస్ రావు, అలిశెట్టి లక్ష్మీ నారాయణలు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేయనున్నారని శుక్రవారం బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని అయిన కోరారు.

# మంద కృష్ణ మాదిగ బహిరంగ సభ విజయవంతం చేయాలని సుడిగాలి పర్యటన



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే లక్ష డబ్బులు వేల గొంతులు ఎస్సీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని దృఢంగా బలపరచాలని తెలియజేస్తూ శుక్రవారం బాన్సువాడ ఎంఆర్పిఎస్ నాయకులు బీర్కూర్ నసురుల్లాబాద్ మండలంలోని పలు గ్రామాలలో మాదిగ వాడలను పర్యటించి కార్యక్రమాన్ని వివరించి విజయవంతం చేయాలని కోరారు. ఫిబ్రవరి 7న ప్రత్యేక వాహనాల్లో భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడ్ల గంగారం, మోచి గణేష్, అంబిలిపూర్ రాజు ,దొబ్బల గంగాధర్, మురగళ్ల సాయిలు, తోపాటు వీరేశం, టేకుర్ల సాయిలు, గరుగళ్ళ బాలరాజ్, శేఖర్, హనుమల్లు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/1/2025 6:28 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-02-2025



# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం

పిట్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు వాసవి కన్యక మాత ఆత్మార్పణ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి కన్యక మాతకు ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ యూత్ మరియు మండల అధ్యక్షులు అధ్యక్షులు బొడ్ల రాజు, పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యుల కుల దైవము అయినా వాసవి కన్యక మాత ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు గంగ ప్రవీణ్, మహిళా కమిటీ అధ్యక్షులు ఉడుగుల ప్రేమల, ఉప్పు విట్టల్, రెడ్డిశెట్టి ప్రసాద్, మరియు మహిళలు వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# రక్షణతో పనిచేసి సింగరేణి అభివృద్ధికి పాటుపడాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, సింగరేణి అభివృద్ధికి పాటుపడుతూ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏరియాలోని కాసీపేట 1 గని నుండి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు తీసుకున్న బి రిలే సర్వేస్ ట్రామర్ శ్రీనివాస్ ను శుక్రవారం గని ఆవరణంలో యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూమయ్య మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేస్తూ, ఉద్యోగులను ప్రోత్సహిస్తుందని, వారిని ఆదర్శంగా తీసుకొని, ఉద్యోగులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. 135 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సింగరేణి బొగ్గు క్షేత్రాలను ప్రైవేటీకరణ చేయడం, సింగరేణికి కొత్త గనులు రాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక నేత ఐఎన్టీయూసీ నాయకుడు జనక్ ప్రసాద్ సూచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి, సింగరేణి బొగ్గు క్షేత్రాలను సింగరేణికి ఇవ్వాలని కోరిన విషయాన్ని, అదే విధంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వేలంపాటలో సింగరేణి బొగ్గు క్షేత్రాలు వేలంపాటను నిరసిస్తూ వినిపించిన నిరసన



గలాన్ని ఆయన గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల నిజం చేయడం, ఐటి మాఫీ చేయడం, కొత్త గనులకై జనక్ ప్రసాద్ ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో, సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తున్నారని, ఆయనకు అండగా కార్మికు లోకం నిలబడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనియన్ కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, నాయకులు సోగల కన్నయ్య, పిట్టల శివకృష్ణ, ఎర్రబెల్లి శంకర్, రాజేశం, గొర్ల శ్రీనివాస్, సంపత్, రవి, ప్రవీణ్, నాగరాజు లు పాల్గొన్నారు.

## అన్ని విద్యాసంస్థలు, పాఠశాలలో మెనో ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని మెనో ప్రకారం అందజేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శనిగాపురం, కంకర బోర్డు జెడ్.పి.హెచ్.ఎస్ పాటశాలలు, బాలికల ఆశ్రమ పాటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా మద్యాహ్న బోజనంలో విద్యార్డులకు వడ్డిస్తున్న మెనో వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్డులను బోజనము ఎలా ఉందని విద్యార్డులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ వారు సరఫరా చేసే సామాగ్రి నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనో ప్రకారం రుచికరమైన బోజనాన్ని అందించాలన్నారు.డైనింగ్ హాలును, కిచెన్ షెడ్ ను, తనిఖీ చేసారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్డులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలన్నారు. టాయిలెట్ల ను తనిఖీ చేసి శుభ్రంగా ఉంచాలని అన్నారు. పట్టణంలోని కంకరబోర్డు ప్రాంతంలోని జిల్లా పరిషత్ పాటశాలను తనిఖీ చేసి మద్యాహ్న బోజనం మెనో ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు,ప్రతి విద్యార్ధి యొక్క సామర్ధ్యాలను అంచనా వేస్తూ సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించాలని సూచించారు, నూరు శాతం ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిత్యం కృషి చేయాలని తెలిపారు,ఈ తనిఖీలో సంబంధిత పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు ఉన్నారు.

## టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో అతివేగంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల టిఎన్జీవో సభ్యత్వాలను పూర్తిచేసిన సందర్భంగా సంఘం కేంద్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో కార్యాలయంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ ఆధ్వర్యంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ని టిఎన్జీవో శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో 90 శాతం సంఘం సభ్యత్వాలు పూర్తి చేయడంతో పాటు జిల్లాలో ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి, సమస్యలు పరిష్కరించడంలో శ్రీహరి సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం జిల్లాలో 90 శాతం సభ్యత్వం చేయడంలో సహకరించిన మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ను, తెలంగాణ పంచాయతీ కార్యదర్శి సెంట్రల్ ఫోరం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ఏ చంద్రమౌళి ని, అదేవిధంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు పొందిన టిఎన్జిఓ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి ని, మందమర్రి యూనిట్ కార్యదర్శి సతీష్ లను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, అంజయ్య, నరేందర్, సంయుక్త కార్యదర్శి సునీత, పబ్లిసిటీ కార్యదర్శి యూసఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, ప్రణవానంద్ లు పాల్గొన్నారు

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం

షీ టీం ఎస్ఐ వి హేమ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం ఎస్ఐ వి హేమ తెలిపారు. జిల్లాలోని దోనబండ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ హేమ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న షీ టీం దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు, దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టి సేఫ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ, సేవలు అందించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీ టీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సేవలు అందిస్తామన్నారు.ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన



వెంటనే డయల్ 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ, నిఘా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షి టీమ్ మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత, భరోసా సెంటర్ కో ఆర్డినేటర్ విజయ,సబ్ ఆర్డినెట్ పుష్పాలత, పాఠశాల కరస్పాండెంట్ రవి , ప్రిన్సిపాల్ దేవేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి దుద్దాల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన

బొర్లం మాజీ ఎంపీటీసీ పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి .తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ,ఉద్యోగ ఉపాధి అవకాశాలు తీసుకొచ్చే దిశగా దావుస్ ,సింగపూర్ పర్యటనలు విజయ వంతంగా ముగించుకొని తిరిగి స్వరాష్ట్రానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఐటి ఇన్ఫర్మేషన్ మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగ మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన శ్రీమతి పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి(మాజీ ఎంపీటీసీ )బోర్లం.

## ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దరన్న జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దరన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, సర్గం మల్లయ్యలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన కాళ్లకు గజ్జెలు కట్టుకొని ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి అహర్నిశలు కృషి చేశారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగా గద్దరన్న జయంతి వేడుకలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎనగందుల సంజీవ, గుడిపాటి కిరణ్, రామ్మూర్తి, చంద్రయ్య, మట్టపల్లి లింగయ్య, కోట రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ను అమలు పరిచిన గ్రామపంచాయతీ సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగుల వంచ గ్రామ పంచాయతీలో ఉన్న ఎన్టీఆర్ ,రాజీవ్ గాంధీ, రాజశేఖర్ రెడ్డి మొదలగు విగ్రహాలు కనపడ కుండా వాటికి దుస్తులను కప్పినారు. శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ రావటంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది కార్యక్రమాన్ని చేపట్టినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కామిశెట్టి సత్యనారాయణ హైమావతి దంపతుల కుమారుడు హరీష్ -కీర్తన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తూము అంజయ్య తిరుపతి గోవిందరావు తూము కోటేశ్వరావు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు మడుపల్లి భాస్కర్, సీనియర్ కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,కన్నబోయిన సీతా రాములు మడుపల్లి నాగేశ్వరావు ఎర్రమల ప్రసాదు గంటల కిరణ్ పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన కార్మికునికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ఏరియాలోని ఆర్కే ఓసీపిలో ఫిట్టర్గా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన పిల్లి పరంధామయ్య దంపతుల ను ఐఎన్టీయూసి నాయకులు ఘనంగా సన్మా నించారు. ఆర్కే ఓసిపిలో శుక్రవారం నిర్వహించిన కార్య క్రమంలో పదవి విరమణ పొందిన కార్మిక దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఐఎన్టియుసి గని పిట్ కార్యదర్శి చెప్యాల రమేష్ మాట్లాడుతూ, పదవి విరమణ పొందిన కార్మికులు అంకితభావంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.వారి శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-02-2025


## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి



**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బాలికల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి తెలిపారు. శుక్రవారం బేటీ బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి, ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికలు, మహిళల సంక్షేమం కోసం న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏదైనా సలహా కోసం డిఎల్ఎస్ఏ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 లో సంప్రదించాలని సూచించారు. ప్రతి ఆడపిల్ల సమాజంలో భద్రతాయుతమైన జీవనాన్ని గడిపే విధంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం జిల్లా మహిళా, సంక్షేమ శాఖ చే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆపత్కర పరిస్థితిల్లో బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని తెలిపారు. పిల్లల రక్షణ కొరకు పోక్సో చట్టం తో బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని, బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సౌజన్య, డిస్ట్రిక్ట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మహమ్మద్ సందాని, మహిళా సాధికారత కేంద్రం, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వేయి గొంతులు లక్షల డబ్బుల సాంస్కృతిక ప్రదర్శనకు కదలిరా

**ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం బొప్పారం గ్రామంలో చిర్ర ఉపేందర్ మాదిగ అధ్యక్షతన సన్నాహక సదస్సు లో పగిడిపల్లి రవీంద్ర మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాద్లో జరిగే వెయ్యి గొంతులు లక్షల డప్పుల చప్పుడుకు భూమి దద్దరిల్లేరా ఆకాశం ఒంగి చూచేలా హైదరాబాద్ ఓనికేలా ప్రపంచ దేశాలు సైతం చెప్పుకునే విధంగా మాదిగల యొక్క ఆవేదన మాదిగల యొక్క దమ్ముందో చూపించేలా ఎక్కడా జరగానటువంటి ప్రదర్శనకు బొప్పారం గ్రామం నుంచి ఇంటికి ఒక డప్పుకు చంకన వేసుకొని ప్రతి ఒక్క ఇంటికి తాళం వేసి ప్రతి ఒక్కరు ఈ ప్రదర్శనలో పాల్గొనాలని జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధికార ప్రతినిధి జొన్నలగడ్డ పుల్లారావు మాదిగ ,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిర్రా ఉపేందర్ మాదిగ,సీనియర్ నాయకులు గ్రామ మాదిగ యువకులు పాల్గొనటం జరిగింది.

## గద్దర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం యావత్ తెలంగాణ ప్రజలకు తీరని లోటు అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు వాకర్స్ రీడింగ్ ఆవరణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా వాగ్గేయ కారుడు, ప్రజాకవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని గద్దర్ పాట ఎంతో ప్రభావం చూపిందని, ఆ పాట ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకువెళ్లిందని తెలిపారు. గద్దర్ జనం కోసం తన పాటలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తుంగపిండి రాజలింగు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా తుంగపిండి రాజలింగు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన ఎన్ వెంకటేశ్వర్లు ను మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కాగా ఆయన స్థానంలో రామగుండం కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రాజలింగును పట్టణ మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ, మున్సిపల్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ను కార్యాలయం అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలు రాజకీయ పార్టీల, ప్రజా,కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మున్సిపల్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు కమిషనర్ ను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థికి దుస్తుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూరు మండలం లోని పెద్ద మల్లారెడ్డి ప్రైమరీ స్కూల్ విద్యార్థి గణిత్ రెండవ తరగతి విద్యార్థి రెండు జతల బట్టలు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాబుకు పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ టెంట్ హౌస్ స్వామి, వడ్ల శ్రీనివాస్, బాపురెడ్డి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాజేశ్వరి, ఉపాధ్యాయులుశ్రీలత, సిద్ది రాములు, స్వామి, కుమార్,తదితరులు పాల్గొన్నారు

## బిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పురం రాజమౌళి, ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్, కోశాధికారిగా కొడి ప్యాక వెంకటేశం, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజమౌళి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘాన్ని అందరు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి అర్చరీలో మెడల్స్ సాధించిన ఆర్ఐ సంపత్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కరీంనగర్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో కాళేశ్వరం జోన్ తరుపున ప్రాతినిధ్యం వహించిన రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ఆర్ఐ ఎంటిఓ గా పని చేస్తున్నటు వంటి సంపత్ రాష్ట్రస్థాయి అర్చరీ లోని రికార్వ్ విభాగంలో సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించి,అల్ ఇండియా పోలీస్ అర్చరీ టీమ్ కి ఎంపికయ్యారు. మెడల్స్ సంపత్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,ఐపిఎస్,ఐజి అభినందించారు.



## జీహెచ్‌ఎంసీ ఛాంబర్ ను ముట్టడించిన బీఆర్ ఎస్ కార్పోరేటర్లు

**మేయర్ లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆగ్రహం..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జీహెచ్ఎంసీ ఛాంబర్ ను ముట్టడించిన బీఆర్ ఎస్ కార్పోరేటర్లు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల దౌర్జన్యం నశించాలనిబనినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. మేయర్ లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడుని కలసి ఫిర్యాదు చేశారు. గురువారం జరిగిన జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్ లో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లను మేయర్ బహిష్కరించారని, కార్పొరేటర్లు లేకుండా బడ్జెట్ ఎలా పాస్ చేస్తారని నిలదీశారు. మేయర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్దియా అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు కి వినతిపత్రం ఇచ్చిన అనంతరం సహచర కార్పొరేటర్లతో కలిసి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మీడియాతో సబిహా గౌసుద్దీన్ మాట్లాడారు. కౌన్సిల్ మీటింగ్ లో మేయర్ గద్వాల విజయలక్ష్మి చిల్లరగా ప్రవర్తించారని మండిపడ్డారు. మార్షల్ పోలీసులతో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లను బయటికి పంపించడం దారుణమన్నారు...

## చర్చ లేకుండా బడ్జెట్ ని ఆమోదించడంపై అడిషనల్ కమిషనర్ శివకుమార్‌కి వినతి

**పత్రం అందజేసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ జి హెచ్ ఏం సి కౌన్సిల్ మీటింగ్లో ఎటువంటి చర్చ జరపకుండా బడ్జెట్ ని ఆమోదించడం పై జీహెచ్ ఏం సి కమిషనర్ కు తన తోటి కార్పొరేటర్లతో ఫిర్యాదు అందజేయడానికి వెళ్లగా అక్కడ కమిషనర్, అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఏడాది బడ్జెట్లో ఖర్చు చేసిన నిధులపై మరియు ఈ ఏడాది బడ్జెట్లో కేటాయించిన నిధులపై ఎటువంటి చర్చ లేకుండా బడ్జెట్ ని ఆమోదించడం, ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు ట బి ఆర్ ఎస్ కార్పొరేటర్ అందరిని అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ,మరియు మరొకసారి బడ్జెట్ పై చర్చ నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు అని అన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని భిక్కనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ సూచించారు. బిక్కనూరు మండలం బస్వాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డాక్టర్. బిఆర్ అంబేద్కర్ పై వ్యాచారచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన ఉంటుందని తెలిపారు. గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధ రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీవన్, కిరణ్, ఎల్లం, గణేష్, స్వామి, బాబు, ప్రేమ్, మధు, చందు, సోహెల్, బస్వాపూర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ పరిసర గ్రామాలలోని ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల శ్రేయోభిలాషులకు నమస్కారములతో తెలియజేయునది ఏమనగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల బాన్సువాడ లో తేదీ 03.02.2025, సోమవారం రోజున ఉదయం 10:00 గంటలకు వసంత పంచమి సందర్భంగా ప్రముఖ పురోహితులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడును వసంత పంచమి అనగా విద్యాధీదేవతయైన శ్రీ సరస్వతీ మాత జన్మించిన రోజు ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులలో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, ధారణ శక్తి కలుగును. కావున తల్లిదండ్రులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడ వలసిందిగా కోరుచున్నాము. విశేషము:బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ మరియు అమ్మవారి ఫోటో చిన్నారులకు అందజేయ బడును. గమనిక :తల్లిదండ్రులు రెండున్నర సంవత్సరాలు పైబడిన పిల్లలను తేదీ 03.02.2025 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు పాఠశాలకు తీసుకొని వచ్చి పేర్లు నమోదు చేసుకుని అక్షరాభ్యాసం చేయించుకోగలరు. అక్షరాభ్యాసం కోసం వచ్చేటప్పుడు తల్లిదండ్రులు కొబ్బరికాయ, పూలదండ,బియ్యం తీసుకొని రావలసిందిగా తెలియ జేస్తున్నాము. పలక-బలపం, పసుపు- కుంకుమ పాఠశాల నుండి ఇవ్వబడును. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-02-2025
6

# జెఎన్‌టియూహెచ్‌లో రీసెర్చ్ మెథడాలజీ తరగతులను మధ్యాహ్నం వేళల్లో నిర్వహించాలి

**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు కి వినతి..**

**జవ్వాజి దిలీప్ జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం జేఎన్ టి యూహెచ్ ప్రొటేక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ సోమవారం నుండి ప్రారంభం కానున్న రీసెర్చ్ మెథడాలజీ తరగతులను ఉదయం 10 గంటల నుండి ఐదు గంటలకు బదులుగా మధ్యాహ్నం రెండు గంటల నుండి ఏడు గంటల వరకు నిర్వహించాలని రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి జెఎన్ టి యుహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ జేఎన్ టి యు హెచ్ విశ్వవిద్యాలయ పరిధిలో ఈ సోమవారం నుండి రీసెర్చ్ మెథడాలజీ తరగతులు ప్రారంభమవుతున్నాయని, జెఎన్ టియుహెచ్ విశ్వవిద్యాలయ పరిధిలో దాదాపుగా అధికంగా పార్ట్ టైం పిహెచ్డి స్కాలర్లే ఉన్నారని వారికి రీసెర్చ్ మెథడాలజీ తరగతులు అనేవి అత్యంత ప్రాధాన్యమని, ఆయా రీసెర్చ్ మెథడాలజీ తరగతులకు హాజరవుతే గాని, తమ థీసిస్ లను తయారు చేసే క్రమంలో తమ పరిశోధన నైపుణ్యాన్ని ఉపయోగించుకోగలుగుతారనికావున అంతటి ప్రాధాన్యం ఉన్న రీసెర్చ్ మెథడాలజీ తరగతులను పరిశోధన విద్యార్థులు తప్పకుండా హాజరయ్యే విధంగా విశ్వవిద్యాలయం ఉన్నత అధికారులూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అందులో భాగంగానే పార్ట్ టైం పిహెచ్డి స్కాలర్లు అధికంగా ఉన్నందున, వారందరూ సైతం ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేస్తున్నందున, వారికి వరుసగా వారం రోజులు సెలవు దొరకడం చాలా కష్టమనీ, కావున అందుకు అనుగుణంగా ఈ సోమవారం మొదలు కాబోయే రీసెర్చ్ మెథడాలజీ క్లాస్ లను ఉదయం 10 గంటల నుండి ఐదు గంటలకు బదులుగా మధ్యాహ్నం రెండు గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించి పార్ట్ టైం పిహెచ్డి స్కాలర్లు సైతం ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయాలని రిజిస్ట్రార్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు జవ్వాజి దిలీప్, జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్, అనిష్ కుమార్, సోహన్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం జేఎన్టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్...తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన 555 ఫిట్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఇంచార్జి బండి రమేష్

**ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు**

**మహేష్ కుమార్ గౌడ్...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మనుషులు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అన్నారు. బోరబండ మోతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 555 ఫిట్నెస్ సెంటర్ ను ఆయన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ప్రతి వ్యక్తి శారీరక మానసిక దృఢత్వానికి కృషి చేయాలని సూచించారు. ఆటలు ఆడటం శారీరిక శ్రమ చేయడం ద్వారా మనిషి పూర్తిస్థాయి ఆరోగ్యం గా ఉంటాడని అన్నారు బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎవరికి వారు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు ఏ వయసు వారైనా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం ద్వారా జీవన కాలాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేష్ గౌడ్ తో పాటు హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా, ఫసియుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్, రఘు, కాంగ్రెస్ యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# అభయారణ్యంలో వెళ్ళే వాహనాలకు పర్యావరణ రుసుము

**జిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని చెన్నూరు డివిజన్ ప్రాణహిత కృష్ణ జింకల వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే వాహనాల నుండి పర్యావరణ రుసుము వసూలు చేయడం కొరకు ప్రతిపాదించడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్ సింగ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు డివిజన్ పరిధిలోని ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంలోకి ప్రవేశించే వాహనాలకు పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు యెంచపల్లి రక్షిత అటవీ ప్రాంతంలోని కంపార్ట్మెంట్ నెంబర్ 329 లో, కోటపల్లి క్షేత్రంలోని పార్పల్లి, చెన్నూర్ క్షేత్రంలోని కిష్టంపేట బీట్ వై -జంక్షన్ వద్ద 2 చెక్ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే రహదారిలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటర్ బాటిల్లు, విస్మరించిన ఆహార పదార్థాలు లేకుండా ఉంచడం ప్రధాన ఉద్దేశ్యంగా పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.

# క్షతగాత్రులను ప్రమర్శించిన తహసిల్దార్ అనిశెట్టి పొన్నం చందర్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాద ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను ఖమ్మంలో ప్రభుత్వ హాస్పటల్‌తో పాటు, ప్రశాంతి హాస్పటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను,బోనకల్ మండల తహసిల్దార్ అన్ని శెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, పరామర్శించి వారికి జరుగుతున్న చికిత్స గురించి వైద్యులను వివరాలుఅడిగి తెలుసుకొని గాయపడ్డ క్షతగాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని కోరారు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# భారత్‌కు సిరీస్

ఇంగ్లండ్‌తో శుక్రవారం జరిగిన నాలుగో టి20లో ఆతిథ్య భారత్ 15 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో టీమిండియా మరో మ్యాచ్ మిగిలివుండగానే 31తో సిరీస్‌ను సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. ఓపెనర్ సంజు శాంసన్ (1) మరోసారి విఫలమయ్యాడు. తిలక్ వర్మ (0), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (0) ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (29) పరుగులు చేశాడు. ఇక రింకు సింగ్ 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో 30 పరుగులు సాధించాడు. మరోవైపు శివమ్ దూబె, హార్దిక్ పాండ్యలు అర్ధ సెంచరీలతో జట్టుకు అండగా నిలిచారు. శివమ్ దూబె 7 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 53 పరుగులు చేశాడు. హార్దిక్ 4 సిక్సర్లు, మరో నాలుగు బౌండరీలతో 53 పరుగులు సాధించాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (23), బెన్ డకెట్ (39) శుభారంభం అందించారు. హారి బ్రూక్ (51) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయితే కీలక సమయంలో భారత బౌలర్లు పుంజుకుని జట్టును గెలిపించారు.




# నెక్లెస్‌రోడ్‌లో గద్దర్ మెమోరియల్

- ఎందరోయోధులకు స్ఫూర్తిప్రదాత
- ఆయనను అవమానిస్తే సహించేది లేదు
- గద్దరన్నను గేట్ బయట కూర్చోబెట్టిన ఆయన గేట్లు బద్దలయ్యాయి
- గద్దర్ జయంతి సభలో సిఎం రేవంత్‌రెడ్డి
- నెక్లెస్‌రోడ్‌లో గద్దర్ మెమోరియల్ ఏర్పాటు

హైదరాబాద్: ప్రజా యుద్ధ నౌక గద్దర్ కుటుంబం సర్వం కోల్పోయింది. వారు ఏనాడు కంటినిండా నిద్ర పోలేదు. నిరంతరం గద్దర్ ప్రజల్లో ఉన్నారు. గద్దర్ తన గళంతో సమాజానికి స్ఫూర్తినిచ్చారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో జరిగిన గద్దర్ జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి మా ట్లాడుతూ గద్దరన్నతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. గత పదేళ్లలో రాజకీయ పరమైన ఇబ్బందులు ఉన్నప్పుడు, ఒంటరిగా అనిపించినప్పుడు గద్దరన్నతో మాట్లాడేవాడినని తెలిపారు. పోరాటానికి ప్రజల గుర్తి ంపు ఉంటుందని తనలో స్ఫూర్తిని నింపేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గద్దర్ అవార్డు కమిటీని ఏర్పాటు చేసేలా భట్టి విక్రమార్కకు బాధ్యతలు అప్పగించామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గద్దర్ మరణం సమాజానికి చేరకుండా ఆనాటి ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. గద్దర్ ఒంటరి కాదు అందరం ఉన్నామని చెప్పి ఎల్బీ స్టేడియానికి ఆయన భౌతిక కాయాన్ని ప్రజల సందర్శన కోసం తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వం ఎల్బీ స్టేడియం గేట్లకు తాళాలు వేస్తే అధికారులను హెచ్చరించి తెరిపించానని ఆయన తెలిపారు. లక్షలాది మంది యోధులను, పోరాట స్ఫూర్తిని ఇచ్చిన సిద్ధాంతకర్తగా గద్దర్‌ను చూడాలన్నారు. గద్దర్ సైద్ధాంతిక కట్టుబాటుతో చివరిశ్వాస వరకు కొనసాగారన్నారు. చుక్క రామయ్య, అందెశ్రీ, జయధీర్ తిరుమల్ రావు, గోరెటి వెంకన్న, గద్దర్‌కు పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదించా మన్నారు. వారెవ్వరు కాంగ్రెస్ నాయకులు కాదనీ, కేంద్ర ప్రభుత్వం అనేది మిథ్య అని, రాష్ట్రాల కలయికనే దేశమని ఆయన అన్నారు. తనతో విభేదించినా నాలుగు కోట్ల సమాజం కోసం మమేకం అయినా వారిని గుర్తించాలన్నదే తమ అభిమతమని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పక్క రాష్ట్రంలో ఐదుగురికి పద్మ అవార్డులు ఇచ్చారు. తెలంగాణ ప్రతిపాదించిన ఐదుగురు ఎందులో తక్కువ..? ప్రధానమంత్రికి తమ నిరసన తెలియజేస్తూ లేఖ రాశామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎడపల్లి, రెంజల్ స్టేషన్‌లకు ఎస్ఐలు లేక ఇబ్బందులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు గత 20రోజుల నుంచి ఎస్సై పూర్తి స్థాయిలో లేకపోవడంతో జనాలు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఇదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఎస్సై వంశీకృష్ణా రెడ్డి అనారోగ్య సమస్యలతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఇన్చార్జ్ గా ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు ఎస్సై లేకపోవడంతో ఇన్చార్జ్ ఏఎస్ఐ ఇతర సిబ్బంది సమాచారం తెలిసినను పిర్యాదు వచ్చే వరకు సరైన చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు స్టేషన్ పరిధిలో కనిష్ట స్థాయిలో కూడ తమ బాధ్యతలు నిర్వహించకుడా ప్రతి చిన్న విషయంలో పై అధికారులు అదేశిస్తెనే చర్యలు తీసుకుంటామని సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. ఎడపల్లి పోలీస్ స్టేషన్ బోధన్ - నిజామాబాద్ రహదారి మధ్యలో ఉండడంతో తరచు ప్రమాదాలు, చిన్న చిన్న తగాదాలు తరచు జరుగుతున్నాయి. స్టేషన్ కు బాధ్యత గల అధికారి లేక పోవడ ంతో బాధితులకు తక్షణ న్యాయం జరగడం లేదు. అదేకోవలో రెంజల్ పోలీస్ స్టేషన్ ఎస్సైసాయన్న సైతం దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్ళగా ఆయన తిరిగి విధుల్లో చేరే పరిస్థితి లేనట్లు తెలుస్తోంది. దీంతో రెంజల్ పోలీస్ స్టేషన్లో ఇంచార్జి ఎస్సైగా ఏఎస్సై కొనసాగనున్నారు. రెంజల్ మండలం కొంత సమస్యత్మక ప్రాంతం కావడం అలాగే మహారాష్ట్ర సరిహద్దుకు అతి సమీపంలో ఉండడం మూలంగా ఇంచార్జిలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదులు,సమస్యలను త్వరగా పరిష్కరంకు నోచుకోవని మండల ప్రజలు పేర్కొంటున్నారు.ఈ రెండు మండలంలో ఎలాంటి క్రైమ్ జరిగినా బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు ఇంచార్జిగా వ్యవహారించాల్సింటుంది. ఇప్పటికైె నా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ఎడపల్లి,రెంజల్ పోలీస్ స్టేషన్ లకు ఎస్ఐ నియమించాలని ఆయా మండల ప్రజలు కోరుచున్నారు.

# పొట్టకూటి కోసం వెళుతూ తిరిగిరాని లోకాలకు..

- కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా.
- ఒకరికి మృతి. పలువురికి తీవ్ర గాయాలు.
- మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..
- విచారం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్







కుటుంబ పోషణ కోసం బోనకల్ నుండి పొరుగు ప్రాంతమైన లింగాల గ్రామానికి మిరప తోట కోసేందుకు కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటన మండల కేంద్రంలో శుక్రువారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే బోనకల్ గ్రామానికి చెందిన 22 మంది కూలీలు రోజువారి పనులు నిమిత్తం పక్కనే గల వత్సవాయి మండలం లింగాల గ్రామంలో మిరప తోటకోసేందుకు ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ట్రాక్టర్ల ద్వారా వెళుతుండగా బోనకల్లోని బీబీసీ కెనాల్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే గల చెట్లలోకి దూసుకుపోవటంతో ట్రక్కు బోల్తా పడి ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ వరమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా కూలీలకు తీవ్ర గాయాలు అవటంతో మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మంలోనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనను అధికారులు ద్వారా తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంఘటనపై దిగ్రాంతి వ్యక్తం చేశారు క్షతగాత్రులను ఫోన్లో పరామర్శించారు. మృతి చెందిన వరమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మండలంలోని పలువురు రాజకీయ నాయకులు ఈ సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ట్రాక్టర్ ప్రమాదంతో బోనకల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పొట్టకూటి కోసం ఇతర గ్రామాలకు వలస వెళుతున్న కూలీలను తీసుకువెళుతున్న ఆటోలు, ట్రాక్టర్లు సామర్థ్యానికి మించి కూలీలను ఎక్కించటంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిపై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు బహిరంగంగా కోరుతున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-02-2025


# జైపూర్ తీర్మానాన్ని ఉల్లంఘించిన సోనియా కుటుంబం

- **ఏకకాలంలో మూడు పదవులను అనుభవిస్తున్న సోనియా కుటుంబం : ఎమ్ఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భారతదేశ చరిత్రలో కీలక స్థానంలో ఉన్న భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో కాంగ్రెస్ పార్టీ చేసిన తీర్మానాలను సోనియాగాంధీ కుటుంబం ఉల్లంఘిస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విమర్శించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబం ఒకే పదవి అన్న సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో సోనియా కుటుంబం మూడు పదవులను అనుభవిస్తుందని మందకృష్ణ మాదిగ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వేల గొంతులు, లక్ష డబ్బులు అన్న నినాదంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాటి రోజుల్లో మాదిగల అంటే సమాజం చిన్నచూపుతో చూసేదని, ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభం అనంతరం అన్ని వర్గాలు వారు మాదిగలను సమానంగా చూడటం ప్రారంభించారని ఆయన తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ఆవిర్భావం కన్నా ముందు మాదిగ గొంతులే లక్ష డప్పులతో సమానంగా వివరించేవారని మందకృష్ణ మాదిగ తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న కోమటిరెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి, జానారెడ్డి కుటుంబాలు జైపూర్ తీర్మానాలకు వ్యతిరేకంగా బహుళ పదవులను అనుభవి స్తున్నారని ఆయన ఆరోపించారు. అంతేగాక కేవలం 20 శాతం జనాభా కలిగిఉన్న మాలజాతి కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర సీఎంను మార్చే స్థితిలో చేరుకున్నారని ఆయన ఆరోపించారు. మొదటి నుండి దేశంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు మాలలను పెంచి పోషిస్తున్నాయని, ముఖ్యమంత్రిగా మాలలను ప్రతిపాదించిందని, ఏఐ సి సి అధ్యక్షులుగా మల్లికార్జున్ ఖర్గే కూడా మాల జాతికి చెందిన వారే నాని మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం జాతీయ నాయకులందరితో కలిశానని, అంతేగాక బీసీ రిజర్వేషన్ ల కోసం ఉద్యమించిన ఆర్ కృష్ణయ్య కూడా పదులకోసం కండువాలు మార్చినప్పటికీ తాను మాత్రం నా జాతి ప్రయోజనాలే ముఖ్యమని భావించానే తప్ప ప్రతి రాజకీయ పార్టీ తనను ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవులను తీసుకోమని కోరినప్పటికీ, తాను తన మాదిగ జాతి ప్రయోజనాలే ముఖ్యంగా భావించాలని వివరించారు. ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతున్న సందర్భాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాదిగల ఆవేదనను అర్థం చేసుకొని సుప్రీంకోర్టులో కొనసాగుతున్న కేసు కసక్టు చేసి ప్రభుత్వపరంగా మాదిగల మద్దతుగా వాదించి కేసు గెలవడం జరిగిందని ఆయన అన్నారు. ఏబిసిడి వర్గీకరణ మద్దతుగా సుప్రీంకోర్టులో తీర్పు అనంతరం దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ముందే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ ద్వారా అమలు పరుస్తామని ప్రకటించి ఐదు నెలలు గడుస్తున్న ఎవరి ఒత్తిడితో అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా




రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ప్రారంభించిన కథనంతో మాదిగల మద్దతుతోనే అంచలంచలుగా ఎదిగి ముఖ్యమంత్రి కాగలిగారు అన్న విషయాన్ని ఆయన గుర్తించాలని ఆయన గుర్తు చేశారు. 59 ఎస్సీ కుటుంబాలలో 58 కుటుంబాలు ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం మద్దతు పలుకుతుండగా ఒక్క మాల జాతి కుటుంబాలు మాత్రమే వ్యతిరేకిస్తున్న వ్యతిరేకిస్తున్నాయని ఆయన విశితంగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించిన ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలుపై స్పష్టమైన వైఖరి ప్రకటించబోతే వేల గొంతులు లక్ష డప్పులతో చారిత్రాత్మక బహిరంగ సభ ద్వారా తెలుప నున్నామని ఆయన వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాదిగ సామాజిక వర్గాలు డప్పులతో సాంస్కృతిక పాటలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకురాలు కలకుంట్ల జయ, సీనియర్ న్యాయవాది, ఎం ఆర్ పి ఎస్ నాయకులు నాగర మంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,భువనగిరి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బర్రె జాంగిర్, బర్రె సుదర్శన్, బట్టు రామచంద్రయ్య, బండారు రవి వర్ధన్, చిలువేరు రమేష్, దుబ్బ రామకృష్ణ, ఇటుకల దేవేందర్ స్వామి కలకుంట్ల బాబురావు,, వేముల అశోక్, అశోక్ వర్ధన్ మహేష్, దర్గాఈ హరిప్రసాద్, దేవేందర్, కే రాజు, వివిధ మండలాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మాజీ కార్మికుల ఆవేదన పట్టేదెవరికి..?

- **పదవి విరమణ నాడు అందని ఆర్థిక ప్రయోజనాలు**
- **రివైజ్డ్ పెన్షన్ కోసం తప్పని ఎదురుచూపులు**
- **ఆలస్యమవుతున్న ఆర్థిక ప్రయోజనాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణిలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందనున్న కార్మికులకు పదవీ విరమణ పొందిన రోజునే ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో యాజమాన్యం విఫలం అవుతుండటం తో పదవీ విరమణ పొందిన రోజునే సంస్థ నుండి కార్మికులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందని ద్రాక్షగా మారాయనే వాదనలు కార్మికవర్గంలో బలంగా వినబడుతున్నాయి. సింగరేణిలో కార్మికులు తమ సర్వీసు పూర్తి చేసిన అనంతరం వారికి గతంలో వారు పనిచేసిన గనులు డిపార్ట్మెంట్లపై ఘనంగా సన్మానించి, వారికి సంస్థ నుండి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు చెక్కుల రూపంలో అందించి, ఘనంగా వీడ్కోలు పలికేవారు. రాను రాను సంస్థలో మారిన పరిస్థితుల నేపథ్యంలో పదవీ విరమణ పొందిన కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు చివరి పనిదినం రోజు ఇవ్వక పోవడంతో కార్మికులు తమకు రావాల్సిన ప్రయోజనాల కోసం పదవి విరమణ అనంతరం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని పలువురు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థ అబివృద్ధి కోసం తమ చెమటను రక్తంగా మార్చి దేశానికి వెలుగులు అందించినప్పటికి పదవీ విరమణ పొందిన కార్మికుల జీవితాలు చీకట్లో మగ్గాల్సి వస్తుందని పలువురు మాజీ కార్మికులు వాపోతున్నారు. సింగరేణి వ్యాప్తంగా ప్రతినెల కార్మికులు పదవీ విరమణ పొందుతున్నప్పటికి వారికి సకాలంలో సంస్థ నుండి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఆలస్యం అవుతుండటంతో ప్రయోజనాల కోసం కార్యాలయాలు అధికారుల చుట్టూ తిరిగి వేసారిపోతున్నమని అసలు సింగరేణి వద్ద డబ్బులు ఉన్నాయా అని పలువురు సింగరేణి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు వారు పనిచేసిన గనులు, డిపార్ట్ మెంట్లపై వారి చివరి పనిదినం రోజున ఘనంగా సన్మానించి కార్మికులకు పదవీ విరమణ పొందిన తరువాత కార్మికులకు వచ్చే ఆర్థిక ప్రయోజనాలతో పాటు బహుమతులు గనుల వేదికపై ఇచ్చేవారని ఇదే ఆనవాయితీని పునరుద్ధ రించాలని కార్మికులు కోరుతున్నారు.తెలంగాణ కొంగు బంగారం అయినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ప్రపంచానికి వెలుగులు పంచుతూ రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన సింగరేణి సంస్థ రాష్ట్ర విభజన అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోను అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా తెలంగాణ కొంగుబంగారంగా మొదటి స్థానంలో నిలిచింది. ప్రత్యేక రాష్ట్రంలో సింగరేణి కార్మికుల హక్కులు, సౌకర్యాలు మెరుగుపడతాయనుకుంటే రాష్ట్రం వచ్చిన తర్వాత సింగరేణిలో పరిస్థితి రోజు రోజుకు దిగజారిందనే విమర్శలు కార్మికవర్గంలో వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ మణిహారంగా నిలిచిన సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు కనీసం వారు పని చేసిన సేవలను గుర్తిస్తూ, వారి చివరి పని దినం రోజున ఎక్కువమంది కార్మికులు ఉన్నప్పుడు పూర్తిస్థాయిలో సన్మాన కార్యక్రమాలు సందడిగా నిర్వహించలేక పోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చివరకు రిటైర్మెంట్ రోజున సన్మాన కార్యక్రమాలకు యాజమాన్యం విడుదల చేసే డబ్బులు చాలడం లేదని బడ్జెట్ పెంచాలని కార్మికవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## స్ట్రక్చర్ సమావేశంలో చర్చించని రిటైర్డు కార్మికుల సమస్యలు

సింగరేణిలో పదవి విరమణ పొందిన కార్మికులకు గతంలో మాదిరిగా ఆయా గనులు డిపార్ట్మెంట్ల వేదికలపై సన్మానాలలోనే వారికి వచ్చే బెనిఫిట్స్ సీఎంపిఎఫ్, గ్రాట్యూటి, పెన్షన్ ఆర్డర్ తో పాటు మెడికల్ కార్డు వంటివి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేస్తామని గత సంవత్సరం జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు హామీ ఇచ్చింది. కార్మికులకు ఇచ్చిన హామీపై ఇటీవల కొత్తగూడెంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రస్తావన తీసుకురాకపోవడంతో కార్మికవర్గంలో గుర్తింపు సంఘంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. అంతే కాకుండా పదవీ విరమణ పొందిన కార్మికులకు రావాల్సిన 11వేతన ఒప్పందపు రివైజ్డ్ పెన్షన్, పెన్షన్ బకాయిల చెల్లింపు, గత సం. లాభాల వాటా చెల్లింపుపై చర్చించక పోవడంపట్ల రిటైర్డ్ కార్మికవర్గంలో తీవ్ర నిరాశ కలిగించింది.

## రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యుటీ చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ

సింగరేణి కార్మికుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 61 సంవత్సరాలకు పెంచిన విషయం తెలిసిందే. పదవీ విరమణ వయస్సు 61సంవత్సరాలు పెంచడం వలన 60 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికులకు వారి గ్రాట్యుటీ 20 లక్షలకు దాటి ఉంటుందని వారికి పదవీ విరమణ రోజునే గ్రాట్యూటి డబ్బులు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ ఆదిశగా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలున్నాయి. ఇదిలా ఉండగా కార్మికుల సీఎంపిఎఫ్ ను 60 సంవత్సరాలకే లెక్కించడం జరుగుతుందని సీఎంపిఎఫ్ డబ్బులు పదవి విరమణ రోజునే చెల్లించవచ్చునని దీనివలన సంస్థకు ఎలాంటి ఇబ్బంది ఉండదని దీనిపై యాజమాన్యంపై గుర్తింపు సంఘం ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయించేలా కృషి చేయాలని కార్మికులు కోరుతున్నారు. పదవీ విరమణ పొందిన రోజే ఆర్థిక ప్రయోజనాలు చెల్లించడం వలన కార్మికులు సీఎంపిఎఫ్ డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండదని పలువురు కోరుకుంటున్నారు.

## రిటైర్మెంట్ రోజే బెనిఫిట్స్ ఇచ్చి కార్మికులను గౌరవించుకోవాలి

## మంద నరసింహారావు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



గత గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేసేలా యజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి అమలు చేయాలి. ముఖ్యంగా పదవి విరమణ పొందిన కార్మికులకు ఆయా గనులపై సన్మానాలు నిర్వహించి, ఇచ్చే బహుమతుల తో పాటు పదవి విరమణ ప్రయోజనాలను అదేరోజు అందించేలా చర్యలు చేపట్టాలి. రిటైర్డ్ కార్మికులకు రావలసిన లాభాల వాటా, రివైండ్ పెన్షన్, పెన్షన్ బకాయిలు చెల్లించేలా యజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయించాలి.

## రివైజ్డ్ పెన్షన్ కోసం తప్పని ఎదురుచూపులు

సింగరేణిలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి 11వ వేజ్ బోర్డు కాలంలో పదవి విరమణ పొందిన కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 1జులై 2021 నుండి 11వ బోర్డు అమలు కావాల్సి ఉండగా 23 నెలల ఆలస్యంగా 1 జూన్ 2023 నుండి 11వ వేజ్ బోర్డు సింగరేణిలో అమలు జరిగింది. 23 నెలల కాలంలో సింగరేణి వ్యాప్తంగా సుమారు 3 వేల నుండి 5వేల పైచీలుకు కార్మికులు పదవి విరమణ పొందగా వారికి నేటికీ 11వ వేజ్ బోర్డు ప్రకారం రివైజ్డ్ పెన్షన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. రివైజ్డ్ పెన్షన్ కోసం కార్మిక సంఘాల నాయకులు సీతారామయ్య,జనక్ ప్రసాద్ లకు వేరువేరుగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో రివైజ్డ్ పెన్షన్ ఎప్పుడు అమలు అవుతుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. నూతన పెన్షన్ అమలైతే పదవి విరమణ పొందిన కార్మికులకు సుమారు కనిష్టంగా 1500 రూపాయల వరకు లబ్ధి పొందనున్నారు. యూనియన్ నాయకులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో పదవి విరమణ కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు



(మొదటి పేజీ తరువాయి)..

పాలమూరు ప్రాజెక్టులను పడుకోబెట్టారని, కాళేశ్వరాన్ని ఎండబెడుతున్నారని అన్నారు. మళ్లీ కరెంట్ కోతలు, నీళ్ల కరువు కనిపిస్తోందని తెలిపారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. నమ్మి ఓట్లు వేస్తే మంచి గుణపాఠం చెప్పారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన పథకాల సంగతి పక్కన బెడితే.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కూడా గంగలో కలిపారని విమర్శించారు. కరోనా సమయంలో కూడా తాము రైతుబంధు, దళితబంధు, పింఛన్లు ఇలా ఏవీ ఆపలేదని గుర్తుచేశారు.

## రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు

కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని కేసీఆర్ ఆరోపించారు. గురుకులాల్లో విద్యార్థుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని..అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారని అన్నారు. 'రైతుబంధుకు రాం రాం..దళితబంధుకు జై భీం' చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని అన్నారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. భూముల ధరలు అమాంతం పడిపోతున్నాయన్నారు. కొత్త ప్రభుత్వానికి కాస్త సమయం ఇవ్వాలనే ఇన్ని రోజులు మౌనంగా ఉన్నామన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనని, మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. త్వరలోనే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రత్యక్ష పోరాటాల్లోకి దిగుతామని, దీనికి బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. అలాగే, బసవేశ్వర ఎత్తపోతల పథకం గురించి హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింత ప్రభాకర్, జీవన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ ఝరాసంగం మండలాధ్యక్షులు ఎం.వెంకటేష్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)..

# ఆర్థిక సర్వే.. కాంగ్రెస్‌కు చెంపదెబ్బ




తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. కొత్తగా కట్టాల్సిందిపోయి హైడ్రా, మూసీ ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారని విమర్శించారు. రైతుల ఖాతాల్లో టకీ టకీ మని పైసలు పడతాయని అన్నారని.. తెలంగాణలో కాకుండా టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# కోడ్ సాకుతో భరోసా ఆపే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్ర హోం మంత్రిగా ఉన్న మీరు ఆ కుటుంబాల శోకాన్ని కనీసం పట్టించుకోకుండా మీ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టమొచ్చినట్లు ఎలా మాట్లాడతారు..?" అని సంజయ్ ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు మాని ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సూచించారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా పథకాన్ని నిలిపివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంజయ్ ఆరోపించారు. రైతు భరోసా ఇప్పటికే కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపించేందుకు కూడా సిద్ధమని తెలిపారు. ఎన్నికల కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999